**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు**

**ది.27-10-2010 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 26-10-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

1/1 - ది.28-08-2010వ తేదీన దసరా ఉత్సవాల నిర్వహణపై సబ్-కలెక్టరు వారి కార్యాలయము యందు జరిగిన కో-ఆర్డినేషన్ మీటింగ్ యందు శ్రీ కనకదుర్గా దేవస్థానము కొండ పైన, దుర్గా ఘాట్ మరియు యితర ప్రాంతాలందు మెడికల్ క్యాంపులు నిర్వహించవలసిందిగా కోరినారు.

మెడికల్ క్యాంపుల నిర్వహణకు మందులు అత్యవసరమైనందున, సదరు మందులు సరఫరా చేయుటకుగాను మెస్సర్స్ లీలా కృష్ణ మెడికల్ ఏజెన్సీ వారి కొటేషను రూ.1,78,817/-లను ఆమోదించుచూ ఆఫీసు వారు తీసికొన్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను మరియు పై మొత్తమును మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-144725/2010).

2/2 - ది.24-10-2008 నెం.317 గల కౌన్సిల్ తీర్మానము నందు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న నాలుగవ తరగతి ఉద్యోగులకు యూనిఫారం, చెప్పులు మొదలైన వాటిని సరఫరా చేయవలసినదిగా తీర్మానించటమైనదనియూ, అందుపై మహిళా ఉద్యోగులకు ఒక్కొక్కరికి సంవత్సరమునకు మూడు చీరలు మరియు మూడు జాకిట్లు పంపిణీ చేయవలసి ఉన్నదనియు, ఆ విధముగా రెండు సంవత్సరములకు అనగా 2006-07 మరియు 2007-08 మహిళా పబ్లిక్ హెల్త్ మరియు నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లకు యిచ్చుటకు మొత్తం 4314 చీరలు మరియు జాకిట్లు అవసరమైనవి.

ప్రభుత్వపు జి.ఓ. నెం.504, తేది: 22-05-2002 ఇండ్రస్ట్రీస్ మరియు కామర్స్ డిపార్టుమెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వుల ప్రకారము మెస్సర్స్ ఆప్-కో వారి నుండి కొనుగోలు చేయవలసి వున్నది. సదరు ఉత్తర్వుల ప్రకారము మెస్సర్స్ ఆప్-కో వారికి సప్లయ్ ఆర్డరు ఇవ్వటం జరిగినది. మెస్సర్స్ ఆప్-కో వారు సదరు చీరలు మరియు జాకిట్లను సరఫరాచేసి అందుకు అయిన మొత్తం రూ.23,09,816/-లను చెల్లించవలసినదిగా కోరియున్నారు.

అందుపై సదరు మొత్తమును మెస్సర్స్ ఆప్-కో వారికి చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-140441/2008).

3/3 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 4 మున్సిపల్ మెటర్నిటీ సెంటర్లలో కమీషనరు గారి బంగ్లాలో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం, చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులు మొదలగు వాటిలో కాంట్రాక్టు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.274, తేది: 17-10-2009 అనుసరించి మొత్తం 22 మంది గూర్ఖాలను రోజుకు ఒక్కొక్కరికి రూ.94/-లు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరము కాలముపాటు

అనగా ది.01-10-2009 నుండి ది.30-09-2010 వరకు గూర్ఖాలను సప్లయ్ చేయుటకు శ్రీమతి రంజాలీ పన్నారీ కుమారి, కాంట్రాక్టరు గారికి అనుమతి మంజూరు చేయబడినది.

మరియు సదరు కాంట్రాక్టు కాలము ది.30-09-2010తో ముగిసియున్నది మరియు సదరు గూర్ఖాల యొక్క ఆవశ్యకత వున్నందున, శ్రీమతి రంజాలీ పన్నారీ కుమారి, కాంట్రాక్టరు గారికి 22 మంది గూర్ఖాలను నెలకు ఒక్కొక్కరికి రూ.4030/- (గవర్నమెంట్ వారి గెజిట్ నోటిఫికేషన్ నెం.3, తేది: 03-09-2006 మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.280, తేది: 2-7-2010 అనుసరించి మినిమమ్ వేజెస్ రూ.4030/-లు అన్ స్కిల్డ్ లేబరునకు చెల్లించవలసి వున్నందున) లు చెల్లించు పద్ధతిపై మరియొక్క సంవత్సరము కాలముపాటు సప్లయ్ చేయుటకుగాను అనగా ది.01-10-2010 నుండి ది.30-09-2011 వరకు కాంట్రాక్టు కాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.ఎఫ్.15-23860 / 2007)

4/4 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వార్డులలో ఉన్న చెత్తను మూసి ఉన్న డంపర్ బిన్నులలో డంపర్ ప్లేసర్స్ వాహనాల ద్వారా చెత్తను ట్రాన్స్‌ఫర్ స్టేషనుకు తరలించుట జరుగుచున్నది. వీటికి కాంట్రాక్టర్లు ద్వారా డ్రైవర్‌లు మరియు క్లీనర్ల సర్వీసులను వినియోగించుచున్నాము. డంపర్ పేసర్లకు మరియు పెద్ద టిప్పర్లకు, చిన్న టిప్పర్లకు సంబంధించి 62 మంది కాంట్రాక్టు డ్రైవర్స్ మరియు క్లీనర్ల అవసరము అగుచున్నది. వీరికి 01-10-2010 నుండి 122 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారుగా రూ.40.92 లక్షలు వ్యయము అగును. వీరికి అగు ఖర్చు ఈ క్రింది విధముగా అంచనా వేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR / Minimum Wage ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | VII | డ్రైవర్‌లు | 62 | రూ.278.15 | రూ.17,245.30 |
| 2 | VII | క్లీనర్లు | 62 | రూ.237.00 | రూ.14,694.00 |

వీరికి 01-10-2010 నుండి 122 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారు రూ.40.92 లక్షలు వ్యయము అగును. కావున సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.40.92 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.13-124630/09)

5/5 - విజయవాడ నగరపాలక సంస్థ మలేరియా స్టోర్సునకు 2500 లీటర్ల బేటెక్స్ అవసరమై ఉన్నందున, సరఫరాకు ది.24-09-2010న కొటేషన్లు సమర్పించబడినవి. సదరు వచ్చిన కొటేషనులలో తక్కువ కోట్ చేసిన సంస్థల యొక్క వివరములను ఈ దిగువ చూపటమైనది.

| వ. నెం. | ఐటమ్ పేరు | కావలసిన మొత్తం | 10 లీటర్ల రేటు రూ. | తక్కువ మొత్తం కోట్ చేసిన సంస్థ పేరు | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| 1 | బేటెక్సు | 2500 లీటర్లు | 17,500/- (4% వ్యాట్ ట్యాక్సుతో) | సుస్వధీప్ ఆగ్రో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ | 43,75,000/- |

2010-2011వ సంవత్సరము బడ్జెట్ నందు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్స్ నిమిత్తము రూ.3 కోట్లు మొత్తము కేటాయించినందున, పై తెలియజేయబడిన మొత్తం రూ.43,75,000/-లు భరించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.4-116204/2009).

6/6 - విజయవాడ నగరపాలక సంస్థలో 22 పట్టణ ఆరోగ్య కేంద్రములు కలవు. వాటిలో 17 నగరపాలక సంస్థ ఆర్థిక సహాయముతోను, 5 ఆరోగ్య కేంద్రములు కుటుంబ సంక్షేమ కమీషనరు వారి ఆర్థిక సహాయముతో కేంద్ర ప్రభుత్వము వారి ఆర్.సి.హెచ్. ప్రాజెక్టు ద్వారా నడుపబడుచున్నవి. ప్రాజెక్టు రూల్సు ప్రకారము ఆరోగ్య కేంద్రములు స్వచ్ఛంధ సంస్థల ద్వారా సిబ్బంది నియామకము మరియు వారి వేతనములు చెల్లించబడుచున్నవి. సిబ్బంది నిర్ణయింపబడిన నెలసరి వేతనము / పారితోషికము బహు స్వల్పము అయినందువలన యం.బి.బి.యస్. వైద్యులు ఎవరూ చేరుట లేదు. అందువలన ఆయుర్వేద వైద్యులచే నడుపబడుచున్నవి. కానీ ప్రైమరీ హెల్త్ కేర్, జాతీయ టీకా కార్యక్రమము మరియు అంటు రోగముల చికిత్స నవీన వైద్యమైన ఆలోపతి నందు ఉండుట వలన యం.బి.బి.యస్. వైద్యులను తప్పక చేర్చుకొనవలెను మరియు మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు 1956 ప్రకారము అంటు రోగములు అరికట్టుట, వ్యాధి నిరోధక టీకాలు యిచ్చుట మరియు మాతా శిశు సంరక్షణ తప్పనిసరిగా చేయవలసిన బాధ్యత కార్పోరేషన్‌పై ఉన్నది. మరియు మలేరియా వంటి కీటక జనిత రోగములు నిర్థారణచేసి తక్షణమే వైద్యము చేయవలసి వున్నది. అందువలన యం.బి.బి.యస్. డాక్టర్లను పూర్తిగా నియమించవలసి ఉన్నది. మరియు వారి వేతనము పారితోషికము బాగా పెంచవలసియున్నది.

ప్రస్తుతము ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఒక మెడికల్ ఆఫీసర్, యిద్దరు ఎ.యన్.యం.లు, ఒక కమ్యూనిటీ ఆర్గనైజర్ మరియు యిద్దరు స్వీపరులు పనిచేయుచున్నారు. వీరికి అదనముగా ప్రస్తుతము నగరములో నెలకొనియున్న జ్వరాల తీవ్రత అంటు వ్యాధుల ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్‌కు ఒక ల్యాబ్ టెక్నీషియన్‌ను అదనముగా నియమించవలసిన అవసరము ఉన్నది. ప్రస్తుతము అర్బన్ హెల్త్ సెంటర్ నందు పనిచేయుచున్న సిబ్బందికి చెల్లించుచున్న వేతనములు చాలా స్వల్పముగా ఉన్నవి. యిటీవల ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.94, తేది: 28-4-2010 ఉత్తర్వుల యందు ప్రస్తుతము అర్బన్ హెల్త్ సెంటర్‌ల యందు పనిచేయుచున్న సిబ్బంది రెమ్యూనరేషన్‌ను పెంచుతూ ఉత్తర్వులు యిచ్చియున్నారు.

ప్రస్తుతము అర్బన్ హెల్త్ సెంటర్ నందు పనిచేయుచున్న సిబ్బందికి చెల్లించుచున్న రెమ్యూనరేషన్ మరియు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము పెంపు చేయుటకు ఉద్దేశింపబడిన రెమ్యూనరేషన్ ఈ దిగువ చూపట్మైనది.

| క్యాడర్ | ప్రస్తుతము చెల్లించుచున్న రెమ్యూనరేషన్ రూ. | పెంచుటకు ఉద్దేశింపబడిన రెమ్యూనరేషన్ రూ. |
|---|---|---|
| మెడికల్ ఆఫీసర్ | 6000/- | 11000/- |
| ఎ.యన్.యం.లు | 3000/- | 4500/- |
| కమ్యూనిటీ ఆర్గనైజర్ | 2500/- | 4000/- |
| ల్యాబ్ టెక్నీషియన్ | -- | 5500/- |
| అసిస్టెంట్ స్టాఫ్ | 1500/- | 3000/- |

17 అర్బన్ హెల్త్ సెంటర్‌లలో పనిచేయుచున్న సిబ్బంది రెమ్యూనరేషన్ పెంపుదల చేయుటకు, సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించుకొనుటకు మరియు పై ప్రభుత్వ ఉత్తర్వుల యందు పెంపుదల చేయబడిన రెమ్యూనరేషన్‌ను 5 అర్బన్ హెల్త్ సెంటర్‌లలో పనిచేయుచున్న సిబ్బందికి కూడా అమలు చేయుటకు కమీషనర్, హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని కోరుటకు స్థాయీ సంఘము వారి ఆమోదమును కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-103503/2010).

7/7 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రదేశములలో (డంపింగ్ యార్డ్, కార్పోరేషన్ మెయిన్ ఆఫీసు, వెహికల్ డిపో, నైట్ షెల్టర్ హోమ్‌లకు) కాపలా నిమిత్తము కాంట్రాక్టర్లు ద్వారా సెక్యూరిటీ గార్డులను వినియోగించుట జరుగుచున్నది. దీనికి సంబంధించి మొత్తము 14 మంది కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డులు అవసరము అగుచున్నది. వీరికి అగు ఖర్చు ఈ క్రింది విధముగా అంచనా వేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | VII | సెక్యూరిటీ గార్డులు | 14 | రూ.196.00 | రూ.2,744.00 |

వీరికి 01-10-2010 నుండి 365 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారు రూ.10.52 లక్షలు వ్యయము అగును. కావున సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.10.52 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి.1-147094 / 10)

8/8 - విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ వార్డులలో చెత్త తొలగింపు నిమిత్తము డంపింగ్ యార్డులో సెక్షనింగ్ మరియు లెవల్ చేయుటకు JCB (6 Nos.) మరియు ఫ్రొక్లైనర్ (2 Nos.) లు వినియోగము 2 షిఫ్టులలో జరుగుచున్నది. కాంట్రాక్టర్ల ద్వారా JCB ఆపరేటర్లు మరియు ఫ్రొక్లైనర్ ఆపరేటర్ల యొక్క సర్వీసు వినియోగించుచున్నాము. వీరికి సంబంధించి మొత్తము 12 మంది యొక్క అవసరము అగుచున్నది. వీరికి అగు ఖర్చు ఈ క్రింది విధముగా అంచనా వేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | VII | JCB ఆపరేటర్లు | 8 | రూ.288.00 | రూ.2,304.00 |
| 2 | VII | ఫ్రొక్లైనర్ ఆపరేటరు | 4 | రూ.288.00 | రూ.1,152.00 |

వీరికి 01-10-2010 నుండి 365 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారు రూ.13.25 లక్షలు వ్యయము అగును. కావున సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.13.25 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి1-147091 / 10)

9/9 - విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ వార్డులలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైన్‌ను శుద్ధి చేయుటకు సీవర్ క్లీనింగ్ మెషిన్ వాహనముల యొక్క వినియోగము జరుగుచున్నది. వీటికి కార్పోరేషన్ వారు ఇద్దరు రెగ్యులర్ డ్రైవర్‌లు మరియు 12 మంది కాంట్రాక్టు డ్రైవర్‌ల యొక్క సర్వీసులు వినియోగించుచున్నాము. వీరికి సంబంధించి మొత్తము 12 మంది యొక్క అవసరము అగుచున్నది. వీరికి ఆగు ఖర్చు ఈ క్రింది విధముగా అంచనా వేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | VII | సీవర్ క్లీనింగ్ మెషిన్ వాహనము డ్రైవర్‌లు | 12 | రూ.288.00 | రూ.3,456.00 |

వీరికి 01-10-2010 నుండి 365 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారు రూ.13.25 లక్షలు వ్యయము అగును. కావున సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము

రూ.13.25 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి1-147089 / 10)

10/10 - విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు కార్పోరేషన్ వారి వాహనముల యొక్క రిపేర్లు నిమిత్తము వివిధ కేటగిరిలలో మెకానిక్‌లు, వెల్డర్లు, ఎలక్ట్రీషియన్, పెయింటరు మరియు హెల్పర్లు యొక్క వినియోగము కాంట్రాక్టర్లు ద్వారా పై కేటగిరీలలో కార్పోరేషన్ సిబ్బందిపోగా ఇంకనూ అవసరమైన వారిని వినియోగించుచున్నాము. వీరికి సంబంధించి మొత్తము 35 మంది యొక్క అవసరము అగుచున్నది. వీరికి అగు ఖర్చు ఈ క్రింది విధముగా అంచనా వేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | VII | మెకానిక్‌లు | 9 | రూ.278.15 | రూ.2,503.35 |
| 2 | VII | వెల్డర్లు | 3 | రూ.278.15 | రూ.834.45 |
| 3 | VII | ఎలక్ట్రీషియన్ | 6 | రూ.278.15 | రూ.1,668.90 |
| 4 | VII | పెయింటర్ | 1 | రూ.278.15 | రూ.278.15 |
| 5 | VII | హెల్పర్లు | 16 | రూ.237.00 | రూ.3,792.00 |

వీరికి 01-10-2010 నుండి 180 రోజులకు వేతనాలు చెల్లించుటకు షుమారు రూ.17.16 లక్షలు వ్యయము అగును. కావున సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.17.16 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి1-147087 / 10)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. ప్రాజెక్ట్ పథకములో మూడు సెట్లు డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) కొనుగోలు చేయుటకు ఈ కార్యాలయపు వర్క్ ఆర్డర్ నెం.Rc.V1-129036/10, dt.23-08-2010 యివ్వడమైనది. ఈ వాహనములను మనుషులు పనిచేయుటకు వీలుకాని ప్రదేశములలో అనగా రైల్వే ట్రాక్‌ల క్రింద, కల్వర్ట్స్ క్రింద, రద్దీ రోడ్డులలో గల పెద్ద కల్వర్ట్లు మరియు నగరములోని మూడు సర్కిల్స్ నందలి పెద్ద డ్రైనులలో డీసిల్టింగ్ చేయుటకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో క్లీన్ చేయుటకు ఉపయోగించెదరు. ఈ వాహనములు ది.22-11-2010 లోపల కార్పోరేషన్‌కు వచ్చును. వీటి ఆపరేషన్ మరియు మెయింటనెన్స్ (రిపేర్లకు, పని చేయించుటకు, పర్యవేక్షణకు) అనుభవము మరియు సాంకేతిక పరిజ్ఞానము గల సిబ్బంది కావలసి యున్నది. అలాంటి వాహనములు ఇంత వరకు కార్పోరేషన్‌లో లేనందువలన వాటిని ఉపయోగించు అనుభవము మరియు పరిజ్ఞానము కల సిబ్బంది కార్పోరేషన్ నందు లేరు. కావున ఒక సంవత్సరమునకు టెండరు ద్వారా మూడు డీసిల్డింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) ప్రతి సెట్‌కు రెండు డంపింగ్ టాంక్‌లు గల వెహికల్స్ ఆపరేషన్ మరియు మెయింటనెన్స్ కొరకు అనగా డీసెల్ ఆయిల్, యింజన్ ఆయిల్, గ్రీజ్ మరియు యితర లూబ్రికెంట్ ఆయిల్స్ నగరపాలక సంస్థ సరఫరా చేయు పద్దతిపై ప్రతిపాదించుచూ అందుకు అంచనా రూ.44,25,972.00లు తయారు చేయడమైనది.

కావున సదరు మూడు డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) ప్రతి సెట్‌కు రెండు డంపింగ్ టాంక్‌లు గల వెహికల్స్ ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు ఆనగా డీసెల్ ఆయిల్, యింజన్ ఆయిల్, గ్రీజ్ మరియు యితర లూబ్రికెంట్ ఆయిల్స్ నగరపాలక సంస్థ సరఫరా చేయు పద్దతిపై ఒక సంవత్సరము కాలమునకు నిర్వహణకు అగు వ్యయము

రూ.44,25,972.00 లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V1-129036/10)

12/12- విజయవాడ నగరపాలక సంస్థకు పబ్లిక్ హెల్త్ స్టోర్సుకు అవసరమైన కన్సర్వెన్సీ ఆర్టికల్స్ సరఫరాకు ది.08-06-2010న టెండర్లు పిలువటమైనది. సదరు వచ్చిన టెండర్లలో తక్కువ కోట్ చేసిన సంస్థల యొక్క వివరములను ఈ దిగువ చూపటమైనది.

| వ. నెం. | ఐటమ్ పేరు | కావలసిన మొత్తం | 2008-2009వ సంవత్సరము రేటు ఆధారముగా తయారు చేయబడిన అంచనా విలువ రూ. | తక్కువ మొత్తం కోట్ చేసిన సంస్థ పేరు | కోట్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | అల్యూమినియం బకెట్లు | 3000 | 5,40,000/- | విజయ సారధి ఎంటర్ప్రైజెస్ | 5,10,000/- |
| 2 | హ్యాండ్ స్ప్రేట్స్ | 500 | 45,000/- | రవికుల ఇంజనీరింగ్ వర్క్సు | 62,500/- |
| 3 | ఐరన్ స్క్రేపర్స్ | 8,000 | 1,12,000/- | విజయ సారధి ఎంటర్ప్రైజెస్ | 1,32,000/- |
| 4 | నాలుగుపళ్ళ దంత్తీలు | 2,500 | 1,85,000/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 2,07,500/- |
| 5 | చిన్న కాలువ పారలు | 800 | 35,200/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 40,000/- |
| 6 | సికిల్స్ | 500 | 16,000/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 19,000/- |
| 7 | హార్డ్ నైవ్స్ (మట్కా కత్తులు) | 250 | 20,000/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 25,000/- |
| 8 | గొడ్డళ్ళు | 400 | 25,600/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 38,800/- |
| 9 | ఫెనాయిల్ | 2,500 లీటర్లు | 62,500/- | రవికుల ఇంజనీరింగ్ వర్క్సు | 90,000/- |
| 10 | యాసిడ్ | 200 లీటర్లు | 4,600/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 7,190/- |
| 11 | ఇనుప గమేళాలు | 400 | 25,200/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 38,000/- |
| 12 | లీఫ్ మ్యాట్స్ | 1,000 | 40,000/- | విజయ సారధి ఎంటర్ప్రైజెస్ | 67,000/- |
| 13 | కొబ్బరి తాడు | 100 Kgs. | 8,000/- | పద్మజా బ్రూమ్ స్టిక్స్ మ్యాన్ఫ్యాక్చరింగ్ యూనిట్ | 10,000/- |
| | | | | మొత్తం : | 12,46,990/- |

పై సంస్థలు సరఫరా చేసిన శాంపిల్స్‌ను తనిఖీ చేయటమైనది. శాంపిల్స్ టెండర్ స్పెసిఫికేషన్స్ ప్రకారము ఉన్నవనియూ, కావున పైన పేర్కొనబడిన సంస్థల యొక్క టెండర్లను ఆమోదించుటకును మరియు పై ఖర్చును 2010-2011 సంవత్సరము బడ్జెట్ నందు కన్సర్వెన్సీ ఆర్టికల్స్ కొనుగోలు నిమిత్తము చూపబడిన రూ.65,00,000/-లు మొత్తము నుండి భరించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.1-138487 / 2010)

13/13- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ కాంప్లెక్సు నందు గల షాపు నెం.4 లీజుదారు అయిన శ్రీ క్వాజా అమీనుద్దీన్ అహమ్మద్ గారు మరియు డి.ఇమ్మానియేలు అను ఇద్దరును కలసి జాయింటుగా వ్యాపారము నిర్వహించుచున్నారనియు మరియు సదరు వ్యాపారము లాభసాటిగా లేనందువలన వ్యాపారము నుండి విరమించుకొని సదరు షాపును శ్రీ డి.ఇమ్మానియేలు గారికి అప్పగించడమైనదనియు కావున సదరు షాపును శ్రీ క్వాజా అమీనుద్దీన్ అహమ్మద్ గారి పేరును తొలగించి శ్రీ డి.ఇమ్మానియేలు గారి పేరున పేరు మార్పు చేయుటకు అంగీకారము తెలియచేసినారు.

సదరు షాపు యొక్క నెలసరి అద్దె రూ.5060/-లు సదరు షాపునకు 9/10 వరకు అద్దె బకాయిలు లేకుండా చెల్లించియున్నారనియు పేరు మార్పు కొరకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది:24-01-2001 ప్రకారము నిర్ణయించిన మ్యుటేషన్ ఫీజు అనగా 18 నెలల అద్దె గుడ్‌విల్ గాను మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్ కలిపి మొత్తము రూ.1,21,440/-లు డి.డి.నెం.48478 మరియు డి.డి. నెం.48477 తేది: 15-06-10న చెల్లించినారు.

శ్రీ కృష్ణ దేవరాయ కాంప్లెక్సు నందు గల షాపు నెం.4కు నెలసరి అద్దె ఈ క్రింది స్టేటుమెంటులో చూపబడిన విధముగా లీజు కివ్వబడినది.

| షాపు నెం. | విస్తీర్ణము | అసలు లీజుదారుని పేరు | పార్టనరు పేరు | నెలసరి అద్దె రూ. | మ్యుటేషన్ ఛార్జీలు మరియు సెక్యూరిటీ డిపాజిట్ రూ. | లీజు పిరియడ్ | అద్దె చెల్లించి నది రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 4 | 147.87 Sq.Ft. | క్వాజా అమీనుద్దీన్ అహమ్మద్ | డి. ఇమ్మానియేల్ | 5,060/- | 1,21,440/- | 30-12-2009 to 31-12-2012 | 9/10 |

కావున పైన తెలిపిన శ్రీ కృష్ణ దేవరాయ కాంప్లెక్సు షాపు నెం.4నకు ప్రస్తుతమున్న క్వాజా అమీనుద్దీన్ అహమ్మద్ గారి స్థానములో భాగస్వామి డి.ఇమ్మానియేలు గారి పేరుతో మార్పు చేయు విషయములో స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-132452 / 2010)

14/14 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాం గోపాల్ సత్రం స్టాల్స్, కె.బి.ఎన్. కాంప్లెక్స్, కాళేశ్వరరావు జనరల్ మార్కెట్టు, హనుమంతరాయ చేపల మార్కెట్టు మరియు రాజీవ్ గాంధీ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నందలి షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున మరియు మరికొన్ని షాపులకు లీజు కాలపరిమితి ముగియబోవుచున్నందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొుక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

## Ramgopal Satram Stalls:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | G.Srinivasarao | 2-2-2008 | 839 | 280 | 1119 | 112 | 3-2-2008 to 2-2-2011 |
| రాంగోపాల్ సత్రం స్టాల్స్ షాపు నెం.2కు W.P.No.4803/05 తేది:15-12-2009న గల జడ్జిమెంటు ప్రకారము లీజుదారుడు 29-6-2010న ఫిబ్రవరి 2010 వరకు అద్దె బకాయిలు లేకుండా చెల్లించియున్నందున లీజు కాలము పొడిగించబడుచున్నది. | | | | | | | | |

## K.B.N.Complex:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | Y.V.Suryanarayana | 19-10-2010 | 2596 | 865 | 3461 | 346 | 20-10-2010 to 19-10-2013 |
| 2 | 38 | Lalaram Chowdary | 22-10-2010 | 1760 | 587 | 2347 | 238 | 23-10-2010 to 22-10-2013 |
| 3 | 39 | Jamuna Devi W/o.Lalaram | 22-10-2010 | 1760 | 587 | 2347 | 238 | 23-10-2010 to 22-10-2013 |

## Old K.G.Market:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NB 39 | D.Jagadeesh Chandra Chakravarthi | 31-5-2010 | 3325 | 1108 | 4433 | 443 | 1-6-2010 to 31-5-2013 |

## New K.G.Market:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | A14 | Smt.Sale Manemma | 27-10-2010 | 333 | 111 | 444 | 44 | 28-10-2010 to 27-10-2013 |

## Hanumantharaya Fish Market:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 179 | M.Apparao | 8-12-2009 | 485 | 162 | 647 | 65 | 9-12-2009 to 8-12-2012 |
| 2 | 183 | Sk.Sirajuddin | 8-12-2009 | 467 | 156 | 623 | 62 | 9-12-2009 to 8-12-2012 |
| 3 | 193 (ST) | D.Durga Naik | 23-4-2010 | 185 | 62 | 247 | 25 | 24-4-2010 to 23-4-2013 |
| 4 | 109 | Ch.Durga Rao | 21-11-2010 | 487 | 162 | 649 | 65 | 22-11-2010 to 21-11-2013 |
| 5 | 114 | R.Mohan | 21-11-2010 | 487 | 162 | 649 | 65 | 22-11-2010 to 21-11-2013 |
| 6 | 115 | R.Mohan | 21-11-2010 | 487 | 162 | 649 | 65 | 22-11-2010 to 21-11-2013 |

## Rajiv Gandhi Wholesale Vegetable Market:

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | L1 | Basava Raghavamma | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 2 | L10 | VENNAM RATNA RAO | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 3 | L11 | K.PITCHAIAH | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 4 | L12 | SK. MASTAN VALI | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 5 | L13 | E.MALLIKHARJUNA RAO | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 6 | L14 | SANIKOMMU AJAY KUMAR | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 7 | L15A | K.RANGA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 8 | L15B | MANCHINENI VEERARAJU | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 9 | L16B | SK. JAFFAR SHARIFF | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 10 | L17B | AZIZ COMPANY | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 11 | L19A | K.R.MOHANA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 12 | L2 | A.APPALA NARAYANA | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 13 | L20B | G.CHANDRA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 14 | L21A | A.DURGA RAO | 31/10/2010 | 5489 | 1829 | 7318 | 732 | 1-11-2010 to 31-10-2013 |
| 15 | L21B | V.LAXMANA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 16 | L22A | INAPAKURTHI VENKATESWARA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 17 | L22B | D.SURYA PRAKASH AND SANKAR | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 18 | L23A | S.VENKATESWARA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 19 | L23B | K. NARASIMHA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 20 | L24A | G.GANESH | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 21 | L24B | M/S S. PANDURANGA RAO VEG.MERCHANTS, PROP.S.PRASAD | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 22 | L25A | B.DHARMA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 23 | L25B | B.RAMESH BABU | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 24 | L26 | THE VIJAYAWADA GENERAL MARKET VEGETABLE AGENT ASSN | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 25 | L3 | P RAMARAO AND SONS | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 26 | L4 | M.RAMA CHANRA RAO AND SONS | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 27 | L5 | D.SAMBA SIVA RAO | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 28 | L6 | B.KRISHNA RAO | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 29 | L7 | G.MANIKYALA RAO | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 30 | L8 | BADETI VENKATA LAXMI KONDAMMA | 31/10/2010 | 3793 | 1264 | 5057 | 506 | 1-11-2010 to 31-10-2013 |
| 31 | L9 | DASARI UDAYA SANKAR RAO | 31/10/2010 | 2400 | 800 | 3200 | 320 | 1-11-2010 to 31-10-2013 |
| 32 | S1 | R.SURYANARAYANA | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 33 | S10 | K.NARASIMHA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 34 | S11 | K.GOVARDHANA KUMAR | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 35 | S12 | CH. VENKATESWARA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 36 | S13 | BODDAKAYALA RAJESWARI | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 37 | S14 | B.APPA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 38 | S15 | SANIKOMMU VIJAYA BHASKARA REDDY | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 39 | S16 | G.V.KRISHNA | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 40 | S17 | K.VEERA BABU | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 41 | S19 | VASIREDDY KRISHNA MOHAN S/O AMARA LINGESWARA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 42 | S2 | THANGETI RAVI KUMAR | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 43 | S20 | SRIVENKATESWARA. VEG.COMPANY.PROP .CH.KANAKALAKSHMI | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 44 | S22 | K. KANAKA MALLESWARA RAO & BROTHER | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 45 | S3 | BHAVANAM VEMA 46REDDY | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 46 | S4 | KOLA RAMA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 47 | S5 | GUNDU PRASADA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 48 | S6 | K.SOMESWARA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 49 | S7 | S.DURGA RAO | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 50 | S8 | DADI VENKATA DURGA BHAVANI | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |
| 51 | S9 | RAAVI KASI REDDY | 31/10/2010 | 1897 | 632 | 2529 | 253 | 1-11-2010 to 31-10-2013 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(N1-116522/2009)

15/15 - కూరగాయల చెత్త మరియు కబేళా వ్యర్థ పదార్ధములు నుండి సేంద్రియ బయోగ్యాస్ ఉత్పత్తి చేసి దాని నుండి విద్యుత్తును తయారు చేయుటకు మొట్టమొదటి సారిగా ప్రయోగాత్మకముగా విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టడము జరిగినది. భారత ప్రభుత్వములోని సాంప్రదాయేతర ఇంధనవనరుల శాఖ మరియు విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తముగా చేపట్టిన ఈ కర్మాగారము సమర్ధ్యము 20 టన్నులు. ఈ కర్మాగారము 2004, నవంబరు నందు ప్రారంభించబడినది. తదుపరి కర్మాగారము నందు బయోగ్యాస్ ఉత్పత్తి చేసి విద్యుదుత్పాదన చేయుట జరిగినది.ఈ అత్యాధునికమైన కర్మాగారమునందు బయోగ్యాస్ నుండి విద్యుదుత్పాదన చేయు జనరేటర్‌ను ఆస్ట్రియా దేశమునుండి దిగుమతి చేసికొనుట జరిగినది. ఈ కర్మాగారము నిర్వహణ చేయుట వలన నగరపాలక సంస్థకు తగినంత ఆదాయము సమకూరుట లేదు. దీనికి ముఖ్య కారణములు విద్యుదుత్పాదన యంత్రము నడుపుటకు సాంకేతికపరమైన నిపుణులు లేకపోవుట, విడి భాగములు స్థానికముగా దొరకకపోవుట, విడి భాగములు అధికఖర్చుతో దిగుమతి చేసుకొనవలసి వచ్చుట మరియు నిర్వహణ ఖర్చు అధికభారమగుట.

పై విషయములను దృష్టిలో వుంచుకొని సదరు కర్మాగారమును నడుపుటకు గాను "ఎక్స్‌పెషన్ ఆఫ్ ఇంట్రస్ట్" పద్ధతిలో టెండరు పిలుచుట జరిగినది. ఆ టెండరు నందు మెస్సర్స్ యస్.వి.యస్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ వారు సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన తదుపరి సాంకేతికపరముగా ఆమోదయోగ్యముగా వున్నందున ఈ కార్యాలయము వారు ఆర్థికపరమైన టెండరును తెరచినారు. ప్రస్తుతము గల కర్మాగారమును వారు ఉపయోగించుకొని దాని నందు 20 టన్నుల వ్యర్ధపదార్ధములను తగిన రీతిలో శుద్ధి చేసి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేయుదురు. తదుపరి బయోగ్యాస్ ను వంట గ్యాస్‌గా మార్చి తగిన విధముగా సిలెండర్‌లలో నిల్వయుంచి మార్కెట్ నందు అమ్ముకొనెదరు. దీనికి సంబందించిన సాంకేతికపరముగా అవసరమైన మార్పులు తమ స్వంత ఖర్చులతో చేసుకొని నిర్వహణ కూడా స్వంతముగా చేయుదురు. తదుపరి ప్రస్తుతము వచ్చిన టెండరు కన్నా మెరుగైన అవకాశమును పొందుటకు వీలుగా "స్విస్ ఛాలెంజ్" పద్ధతినందు మరల టెండరు పిలుచుట జరిగినది. కాని సదరు టెండరు నందు వేరెవరు పాల్గొనియుండలేదు. అందువలన మెస్సర్స్ యస్.వి.యస్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ వారిని సంప్రదింపులకు పిలచిన పిదప యింకనూ మెరుగైన ప్రతిపాదనను నగరపాలక సంస్థకు ది.20-07-2010 వ తేదీన సమర్పించుట జరిగినది.ఆ సంస్థ అంగీకారముననుసరించి సంవత్సరమునకు రూ.1,50,000.00 లకు తగ్గకుండా వారికి వచ్చిన లాభము నందు 50% నగరపాలక సంస్థకు ఇచ్చుటకు అంగీకరించినారు.

**ఇందుకు గాను నగరపాలక సంస్థ సదరు సంస్థ వారికి కలుగజేయవలసిన సౌకర్యములు**

1. బయోగ్యాస్ కర్మాగారము నందు గల పరికరములు మరియు స్థలమును యథావిధిగా అప్పగించుట
2. కర్మాగారము వెనుక భాగమున ఒక ఎకరము స్థలమును అదనముగా చెత్తను విభజన చేయుటకు గాను ఆ సంస్థ వారికి ఏర్పాటు చేయుట.
3. లీజు కాలము 12 సంవత్సరములు
4. సంస్థ వారు వారి యొక్క సాంకేతిక విధానమునకు అనుగుణముగా ప్లాంట్ నందు మార్పులు చేసుకొనటకు అనుమతినిచ్చుట.
5. నగరపాలక సంస్థ నిర్దేశించిన కూరగాయల మార్కెట్లు మరియు కబేళా నుండి 20 టన్నుల వ్యర్ధ పదార్ధములు సదరు సంస్థ వారు సేకరించి రవాణా చేసుకొనుటకు అనుమతించుట.

6. కొత్తగా నిర్మించుచున్న 40 యం.యల్.డి మరియు 20 యం.యల్.డి ప్లాంట్ల నుండి ఉత్పత్తి అగు బయోగ్యాస్‌ను సదరు సంస్థ వారికి అమ్ముటకు తొలి అవకాశము ఇచ్చుట.

**సదరు సంస్థ వారు చేయవలసిన పనులు**

1. సదరు సంస్థ వారికి వచ్చు నికర లాభములో రూ.1,50,000/- లకు తగ్గకుండా 50% నగరపాలక సంస్థ వారికి ఇచ్చుట
2. రూ.2,00,000/- నగరపాలక సంస్థ కు సెక్యూరిటీ డిపాజిట్ రూపేణా చెల్లించుట.
3. ప్రతి మూడు సంవత్సరములకు సంస్థ వారికి వచ్చు నికర లాభములో $33^{1/3}$ % మొదటి ప్రతిపాదనకు అదనముగా పెంచుట
4. ఈ సంస్థ వారికి అవసరమైన అనుమతులు, లైసెన్సులు కాలుష్య మండలి వారి నిబంధనలకు లోబడి కర్మాగారము నిర్వహణ చేపట్టుట
5. టెండరు నిబంధనలకు లోబడి సదరు సంస్థ వారు నిర్వహణ చేయుట

మెస్సర్స్ యస్.వి.యస్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ వారు నగర పాలక సంస్థకు యిచ్చిన వివరములు.

| వ.నెం | అవసరమైన మెషినరి మరియు యితర సామాగ్రి కొనుగోలు చేయుటకు | రూ. |
|---|---|---|
| 1 | ఆఫీస్ మెయింటినెన్స్ నిమిత్తము | 120000.00 |
| 2 | పనివార్లకు 15 మందికి | 810000.00 |
| 3 | అవసరమైన వెజిటబుల్ వేస్ట్ మరియు కబేళా వేస్ట్ నకు | 540000.00 |
| 4 | యింధనము మరియు కరెంట్ ఛార్జీలు | 240000.00 |
| | **సాలుసరి ఖర్చు** | **17,10,000.00** |
| | **ఇతర ఖర్చులు** | **17,500.00** |
| | **మొత్తము సాలుసరి ఖర్చు** | **17,27,500.00** |

| | **బయో గ్యాస్ కర్మాగారము నందు ఉత్పత్తి వివరములు** | |
|---|---|---|
| 1 | ముడ్డి బయో గ్యాస్ కర్మాగారము స్థాపిత సామర్ధ్యము | 1660Cum |
| 2 | డైజెస్టర్ ఎఫిషియన్సి | 55% |
| 3 | ముడ్డి బయో గ్యాస్ ఉత్పత్తి రోజు ఒక్కింటికి | 880 Cum |
| 4 | వాయు వుల నిష్పత్తి | |
| 5 | మీథ్దేన్ వాయువు | 60% |
| 6 | ఇతరములు | 40% |
| 7 | మీథ్దేన్ వాయువు ఉత్పత్తి రోజు ఒక్కింటికి | 528 Cum |
| 8 | కిలోలలో | 1.25 |
| 9 | మీథ్దేన్ వాయువు కిలోలలో రోజు ఒక్కింటికి | 422.4 |
| 10 | మార్కెట్టు విలువ కిలో ఒక్కింటికి | 16 |
| 11 | రోజు ఒక్కింటికి ఆదాయము | 6758.4 |
| 12 | నెలకు అదాయము | 168960.00 |
| 13 | సంవత్సరము నకు అదాయము | 2027520.00 |

| | | |
|---|---|---|
| 1 | **సాలుసరి ఆదాయము** | **2027520.00** |
| 2 | **మొత్తము సాలుసరి ఖర్చు డిప్రెసియేషన్ తో కలిపి** | **17,27,500.00** |
| 3 | **సాలుసరి మిగులు** | **3,00,020.00** |
| 4 | **కార్పొరేషన్ నకు యివ్వ చూపిన మొత్తము** | **1,50,000.00** |
| 5 | **బిడ్డర్ నకు సాలుసరి మిగులు ( ఆదాయము)** | **1,00,020.00** |

సదరు కర్మాగారమును లీజుకు ఇచ్చుట వలన నగర పాలక సంస్థ వారికి కలుగు లాభములు

| | |
|---|---|
| 1 | మెయింటెనెన్స్ నిమిత్తము సంవత్సరమునకు అగు ఖర్చు రూ.17.10 లక్షలు మిగులును. |
| 2 | ప్రతి మూడు సంవత్సరములకు డిపార్టుమెంట్ నకు సాలుసరి వచ్చు రూ.1,50,000.00 ల పై $33^{1/3}$ % పెచ్చు ఆదాయము వచ్చును. |
| 3 | సదరు ప్లాంట్ లీజుకు ఇచ్చుట వలన శానిటేషన్ వెహికల్స్ మరొక విధముగా వినియోగించుకొనవచ్చును. |
| 4 | డిపార్టుమెంట్ పనివారలకన్న మెరుగైన సాంకేతిక పనివారలతో సదరు లీజు దారులు ప్లాంట్ ను శక్తివంతముగా నడుప గలరు. |
| 5 | సదరు లీజు దారులు అవసరమైన పనిముట్లు మరియు పరికరములు తమ సొంత ఖర్చులతో మరమ్మతులు చేసుకొనగలరు. అందువలన నిర్దేశిత బయో గ్యాస్ ఉత్పత్తి అగును. |
| 6 | అట్లు ఉత్పత్తి అయిన నాణ్యమైన బయోగ్యాస్ వినియోగమునకు అవసరమైన విధముగా తీసుకొని పోయి అగ్రిమెంట్ అయిన విధముగా వినియోగదారులకు అందుబాటులో యుంచును. |

అందుపై

అ) సదరు మెస్సర్స్ యస్.వి.యస్ ఇంజినీరింగ్ ఎంటర్ప్రైజెస్, హైదరాబాద్ వారి టెండరు పరిశీలనకు మరియు ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

ఆ) సదరు టెండరు ఆమోదించినయెడల మెస్సర్స్ యస్.వి.యస్ ఇంజినీరింగ్ ఎంటర్ప్రైజెస్, హైదరాబాద్ వారికి బయో మెథనైజేషన్ కర్మాగారమును అచటగల పరికరములతో కలిపి దానివెనుక ఒక ఎకరము స్థలము 12 సంవత్సరములు లీజు నకు ఇచుటకు మరియు వారు ప్రతిపాదించిన సాంకేతిక విధానము అమలు చేసి టెండరు నిబంధనలకు లోబడి కర్మాగారము నిర్వహణచేయుటకు గాను ఆమోదము కోరడమైనది.

(Rc.No.EE-V-127075)

16/16 - విజయవాడ నగరపాలక సంస్థ వారి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు గల సింథటిక్ టెన్నిస్ కోర్టులందు విద్యార్థులకు, యువతీ యువకులకుగాను టెన్నిస్ నందు శిక్షణ ఇచ్చుటకు శ్రీ బండారు సాయిబాబు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు ఒక సంవత్సరము సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసియున్నందున స్టేడియం నందు టెన్నిస్ కోచ్‌గా నియమించవలసినదిగా తమ అర్జీ నందు కోరినారు.

కమీషనరు గారి ఆదేశములననుసరించి కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి అయిన శ్రీ బి.సుధాకర్ గారు టెన్నిస్ కోచ్‌గా నియమించుటకు కావలసిన యోగ్యతా పత్రములు మరియు అతని యొక్క సేవలు స్టేడియం నందు గల టెన్నిస్ కోర్టులందు అవసరము ఉన్నందున టెన్నిస్ కోచ్‌నకు నెలకు రూ.15,000/-ల చొప్పున గౌరవ పారితోషికము చెల్లించు పద్ధతిపై నియమించవలసినదిగా తెల్పినారు.

స్టేడియం నందు గల టెన్నిస్ కోర్టులకు జూన్-2010 నుండి సెప్టెంబరు-2010 వరకు వచ్చిన ఆదాయ వివరములు సమర్పించడమైనది.

కావున శ్రీ బండారు సాయిబాబు గారిని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు టెన్నిస్ కోచ్ సేవలు అవసరము ఉన్నందున ది.01-06-2010 నుండి ది.31-05-2011 వరకు అనగా 11 నెలలపాటు నియమించవలసినదిగా మరియు వీరికి ప్రతి నెల రూ.15,000/-ల చొప్పున గౌరవ పారితోషికము చెల్లించుటకు అనుమతి కోరుతూ మరియు అందుకుగాను అగు వ్యయము రూ.1,65,000/-లు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.డి.యస్.55316/06).

17/17- విజయవాడ నగరములో ప్రభలుతున్న జ్వరాలు నియంత్రణ కొర్కై ప్రస్తుతము ఉన్న వైద్యుల కొరత వలన 4 గురు మెడికల్ ఆఫీసర్స్ అత్యవసరముగా కావలసివున్నందు వలన ది.18-9-2010వ తేదీన MBBS పట్టభద్రులై వుండి అనుభవము గల వైద్యులు విజయవాడ నగరపాలక సంస్థ హాస్పిటల్స్ నందు పనిచేయుటకు ఆసక్తి గల వారిని పత్రికా ముఖముగా ఇంటర్వ్యూల కొరకు పిలువటమైనది.

సదరు ఇంటర్వ్యూలకు హాజరైన వారి నుండి 4 గురు MBBS పట్టభద్రులను రాణిగారితోట, గుణదల, రామరాజ్య నగర్ మరియు సింగ్‌నగర్ తదితర ప్రాంతాలలోని నగరపాలక సంస్థ హాస్పిటల్స్‌లలో పనిచేయుటకు ఒక్కొక్కరికి రూ.30,000/-లు జీతముపై 3 నెలలకాలముపాటు కాంట్రాక్టు పద్దతిపై పనిచేయించుకొనుటకు నియమించటమైనదనియు, అందుకు అగు ఖర్చు రూ.3,60,000/-లు వారికి జీతము నిమిత్తము చెల్లించవలసివుండుననియు, నగరములోని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితుల దృష్ట్యా కమీషనరు గారిచే తీసుకొనబడిన పై చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-147164/2010).

18/18- శ్రీ యం. రాబర్ట్ జోనా, రిటైర్డు రెవిన్యూ ఆఫీసర్ కుడి కంటికి చేయించిన కేటరాక్టు ఆపరేషను నిమిత్తము ది.13-08-2010 నుండి ది.14-08-2010 వరకు శ్రీ చైతన్య కంటి హాస్పిటల్, విజయవాడ నందు అయిన వైద్య ఖర్చులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారి లేఖ నెం. ఆర్.సి.2653/G6/10, Dt.29-09-2010 నందు రూ.10,800/-లుగా నిర్ణయించినారు.

పై వైద్య ఖర్చులను శ్రీ యం. రాబర్ట్ జోనా, రిటైర్డు రెవిన్యూ ఆఫీసర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-145951 / 2010).

19/19- శ్రీ యం. వెంకటేశ్వర్లు, రిటైర్డు రెవిన్యూ ఇన్స్పెక్టరు కుడి కంటికి చేయించిన కేటరాక్టు ఆపరేషను నిమిత్తము ది.13-04-2010 నుండి ది.14-04-2010 వరకు శ్రీదేవి కంటి హాస్పిటల్, విజయవాడ నందు అయిన వైద్య ఖర్చులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారి లేఖ నెం.ఆర్.సి.2393/G6/10, Dt.20-09-2010 నందు రూ.16,317/-లుగా నిర్ణయించినారు.

పై వైద్య ఖర్చులను శ్రీ యం. వెంకటేశ్వర్లు, రిటైర్డు రెవిన్యూ ఇన్స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-140991 / 2010).

20/20- శ్రీ యం. రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంటు ది.19-06-2010న గల అర్జీ నందు తన భార్య అడినోమసిస్ ట్రీట్‌మెంటు నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.07-06-2010 నుండి ది.08-06-2010 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.28,516/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు వారి యొక్క లేఖ L.Dis.No.30344(1)/MA-C/10, Dt.10-09-2010 నందు శ్రీ యం. రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్‌కు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ

రూ.22,185/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు-1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్ నెం.74, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.15-3-2005, జి.ఓ.యం.యస్ నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.11-5-2006, జి.ఓ.యం.యస్ నెం.105, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.9-4-2007, జి.ఓ.యం.యస్ నెం.397, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.14-11-2008ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.22,185/-లను (ఇరవై రెండు వేల నూట ఎనభై అయిదు రూపాయలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ యం. రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-133436 / 2010).

21/21- శ్రీమతి యస్. కుసుమ కుమారి, భర్త: లేటు యస్. విశ్వేశ్వర రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ వారికి గుండె చికిత్స నిమిత్తము డా. రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్, విజయవాడ నందు ది.25-06-2010 నుండి 29-06-2010 వరకు అయిన వైద్య ఖర్చులను డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి లేఖ యస్.డిస్. నెం.34595(1) MA-E/10, Dt.28-09-2010 నందు రూ.40,500/-లుగా నిర్ణయించినారు.

పై వైద్య ఖర్చులను శ్రీమతి యస్. కుసుమ కుమారి, భర్త: లేటు యస్. విశ్వేశ్వర రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-138249 / 2010).

22/22- శ్రీ యం. వెంకయ్య, పబ్లిక్ రిలేషన్ అధికారి ది.31-7-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2875/ 1058 / MC / 2010-11, తేది: 27-9-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.17,900/-లు చొప్పున ది.1-8-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.6,86,780/-
3. కుటుంబ పింఛను రూ.17,900/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.14-3-2017 వరకు ఆ తదుపరి ది.15-7-2017 నుండి రూ.10,740/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యం. వెంకయ్య, రిటైర్డు పబ్లిక్ రిలేషన్ అధికారి వారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-143075 / 2010)

23/23 - శ్రీమతి వి. నాగమణి, సూపరింటెండెంటు ది.31-8-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2874/ 1057 / MC / 2010-11, తేది: 23-9-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.12,150/-లు చొప్పున ది.1-9-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,66,158/-
3. కుటుంబ పింఛను రూ.12,150/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.11-8-2017 వరకు ఆ తదుపరి ది.12-8-2017 నుండి రూ.7,290/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి వి. నాగమణి, రిటైర్డు సూపరింటెండెంటు వారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-142399 / 2010)

24/24 - శ్రీ బి. వెంకటరావు, మీటర్ బోయ్ ది.30-6-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2872 / 859 / MC / 2010-11, తేది: 23-9-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.9,260/-లు చొప్పున ది.1-7-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,55,278/-
3. కుటుంబ పింఛను రూ.9,260/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30-6-2015 వరకు ఆ తదుపరి ది.1-7-2015 నుండి రూ.5,556/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి. వెంకటరావు, రిటైర్డ్ మీటర్ బోయ్‌కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-141235 / 2010)

25/25- శ్రీ సి.హెచ్. మంగయ్య, వాచ్‌మెన్ ది.31-7-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2877 / 1070 / MC / 2010-11, తేది: 28-9-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.7,850/-లు చొప్పున ది.1-8-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,06,175/-
3. కుటుంబ పింఛను రూ.7,850/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.31-7-2015 వరకు ఆ తదుపరి ది.1-8-2015 నుండి రూ.4,710/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ సి.హెచ్. మంగయ్య, రిటైర్డు వాచ్‌మెన్‌కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-145783 / 2010)

26/26- జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెం.ఎస్.ఏ.2867/ఎం.సి./695/2010-11, ది.20-8-2010 నందు శ్రీమతి మాలకొల్లు కోటేశ్వరమ్మ, చనిపోయిన పి.హెచ్.వర్కరు భర్త: శ్రీ మాలకొల్లు వెంకటపతికి కుటుంబ పింఛను లాభములు యీ క్రింది విధముగా నిర్ణయించినారు.

1. మరణ పారితోషికము రూ.93,600/-లు,
2. కుటుంబ పింఛను నెలకు రూ.3,600/-లు చొప్పున ది.10-12-2006 నుండి ది.9-12-2013 వరకు ఆ తదుపరి ది.10-12-2013 నుండి రూ.2,160/-లు చొప్పున మరణించు వరకు చెల్లించునట్లు,

కావున సదరు పై తెల్పిన విధముగా కుటుంబ పింఛను లాభములు శ్రీ మాలకొల్లు వెంకటపతికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-114651 / 2010)

27/27- జిల్లా ఆడిట్ ఆఫీసరు, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి. నెం.2634/MC/450/2010-11, తేది: 30-7-2010 ననుసరించి శ్రీమతి కొండా దుర్గమ్మ, ది.30-6-2009న రిటైరైన పి.హెచ్.వర్కరు వారికి కమ్యుటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా మంజూరు చేయడమైనది:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,92,355/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.4,085/-లు నుండి నెలకు రూ.1,634/-లు మినహాయించి మిగిలిన రూ.2,451/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీమతి కొండా దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-149576 / 2010)

28/28- విజయవాడ నగరపాలక సంస్థలోని రాఘవయ్య పార్కు నందు పడిపోయిన ఇనుప వంతెన నిర్మాణ దశలోనే కూలిపోగా ఆ ఇనుమును కాలువ నుండి తీసి పార్కు నందు వుంచినారు. దీనిపై లీగల్ సెల్ వారి రిమార్కులు కోరగా పడిపోయిన బ్రిడ్జిపై ఏ విధమైన కేసులు లేవని, కోర్టు కేసు వున్నది వర్కుమెన్ కాంపెన్సేషన్‌పై ఉన్నది కూడా W.C. No.71/98 నుండి డిస్‌మిస్ చేయబడినందున పార్కు అభివృద్ధికి మరియు సందర్శకులకు ఆటంకముగా వున్నందున ఉన్న పాత ఇనుము (Iron Girders) అచ్చట నుండి తొలగించుటకుగాను ఆసక్తి గల వ్యాపారులు మరియు సంస్థల నుంచి టెండర్-కమ్-వేలం పద్ధతిలో టెండర్లు ఆహ్వానించి టెండరుదారుల సమక్షములో ది.14-9-2010న బహిరంగ వేలము నిర్వహించగా టన్ను ఒక్కింటికి రూ.13,500/- Vat @ 4% + Incidental Charges @ 1% చొప్పున ఆఫర్ చేసినారు. సదరు రేటు తక్కువగా ఉండుట వలన, టెండర్-కమ్-బహిరంగ వేలమును రద్దుచేసి మరల ది.06-10-10 బహిరంగ వేలము నిర్వహించగా ఈ క్రింది పట్టికలో చూపబడిన 32 మంది టెండరుదారులకుగాను 11 మంది మాత్రమే వేలములో పాల్గొనినారు మరియు వారి పేర్లకు ఎదురుగా చూపబడిన మొత్తము ఆఫర్ చేసినారు.

| Sl. No. | Name of the Contractor | Auction Rate for M.Tonne | Tender Rate for Tonne |
|---|---|---|---|
| 1. | M/s. A.K. Traders | Not participated | Rs.14,711/- |
| 2. | Sri Abdul Jabbar, Ashok Nagar, Vja. | Not participated | Rs.13,800/- |
| 3. | Sri Ali Baig | Not participated | Rs.14,160/- |
| 4. | M/s. Aravind Enterprises | Not participated | Rs.14,000/- |
| 5. | Sri B.Bharath | Not participated | Rs.15,000/- |
| 6. | Sri G.V.Ramanaiah | Rs.17,400/- | Rs.12,000/- |
| 7. | Sri G.Vijaya Kumar, MTM | Not participated | Rs.13,200/- |
| 8. | Sri J.V.Siva Prasad, MTM | Not participated | Rs.13,400/- |
| 9. | M/s. J.K.Old Iron Merchants | Rs.18,000/- | Rs.14,499/- |
| 10. | Sri Khadar Baig | Not participated | Rs.13,550/- |
| 11. | M/s. Krishna Traders | Not participated | Rs.11,000/- |
| 12. | M/s. KGN Business Corporation | Rs.16,800/- | Rs.14,000/- |
| 13. | Sri Md.Aslam, GNT. | Rs.17,100/- | Rs.15,100/- |
| 14. | Sri MD. Feroz | Not participated | Rs.12,000/- |
| 15. | Sri MD. Mukteyar | Not participated | Rs.13,600/- |
| 16. | Sri MD.Liyakat Ali | Not participated | Rs.14,000/- |

| | | | |
|---|---|---|---|
| 17. | Sri MD.Khutubuddin | Rs.16,900/- | Rs.14,500/- |
| 18. | Sri MD. Saleem | Rs.18,400/- | Rs.14,750/- |
| 19. | M/s. M.M.Ali & Sons Enterprises | Not participated | Rs.14,000/- |
| 20. | Sri P.Prakash | Not participated | Rs.14,250/- |
| 21. | Sri R.Anil Kumar | Rs.19,200/- | Rs.18,000/- |
| 22. | Sri S.Krishnajuna Raju | Not participated | Rs.12,000/- |
| 23. | Sri Shaik Abdul Sattar | Not participated | Rs.13,500/- |
| 24. | Sri Sk.Basheer | Not participated | Rs.13,600/- |
| 25. | M/s. Sai Ganesh Scrap Merchants | Rs.18,100/- | Rs.14,111/- |
| 26. | M/s.Sri Nagamani VLCCS Ltd., | Not participated | Rs.13,880/- |
| 27. | M/s. Sirivarsha Steels | Rs.17,300/- | Rs.17,086/- |
| 28. | Sri T.Srinivasa Rao, MTM | Not participated | Rs.13,000/- |
| 29. | Sri V.Bhaskar | Rs.18,600/- | Rs.13,300/- |
| 30. | M/s. Yukay Enterprises | Rs.19,300/- | Rs.15,009/- |
| 31. | Sri Y.Venkateswara Reddy | Not participated | Rs.13,500/- |
| 32. | M/s. Zainab Steels | Not participated | Rs.12,000/- |

సదరు రాఘవయ్య పార్కు నందు పాత ఇనుము (Iron Girders) షుమారు 21.35 టన్నులు కలదు. అత్యధికముగా ఆఫర్ చేసిన వారు M/s. Yukay Enterprises టన్ను ఒక్కింటికి ధర రూ.19,300/- + VAT @ 4% + Incidental Charges @ 1% అందరికంటే ఎక్కువ మొత్తము. కావున వారికి పాత ఇనుము తరలించుటకు అనుమతి యిచ్చిన యెడల నగరపాలక సంస్థకు రాగల ఆదాయము అన్ని పన్నులతో కలుపుకొని టన్ను ఒక్కింటికి ధర రూ.19,300/- + VAT @ 4% + Incidental Charges @ 1% చొప్పున షుమారు 21.35 టన్నులకు రూ.4,32,658/-లు వచ్చును.

కావున సదరు పాత ఇనుము (Iron Girders) తరలించుకొని పోవుటకు M/s. Yukay Enterprises వారు ఆఫర్ చేసిన ధరను ఆమోదించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E.E-3-146387/2010).

29/29- 2010-11 సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయమునకు అవసరమగు స్టేషనరీ కంప్యూటర్ స్టేషనరీ, ప్రీప్రింటెడ్ ఫారములు, ప్రింటింగు, బైండింగు మరియు స్క్రీన్ ప్రింటింగ్ స్టేషనరీ సప్లయి చేయుటకుగాను ఆసక్తి కలిగిన సప్లయర్స్ వద్ద నుండి కొటేషన్‌లు ఆహ్వానింపబడినవి. సదరు పిలువబడిన కొటేషన్‌లలో రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యముతో నడుపబడు సంస్థలయిన లేపాక్షి మరియు విజయకృష్ణా సూపర్‌బజార్ వారిచే కోడ్ చేయబడిన ధరలలో తక్కువ ధరలను పరిగణలోనికి తీసుకొని, నగరపాలక సంస్థ వారికి కావలసిన మొత్తము స్టేషనరీకి అగు ఖర్చు యొక్క అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయటమైనది.

1. కంప్యూటర్ మరియు జనరల్ స్టేషనరి (53 ఐటమ్) రూ.10,00,000/-
2. ప్రీప్రింటెడ్ స్టేషనరీ (8 ఐటమ్) రూ. 3,00,000/-
3. మున్సిపల్ ఫారములు (17 ఐటమ్) రూ. 1,75,000/-
4. ప్రింటింగు, బైండింగు మరియు స్క్రీన్ ప్రింటింగు రూ.15,00,000/-

పై తెలిపిన అంచనా విలువలపై ది.24-7-2010న టెండర్-కమ్-నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి గల సప్లయిర్స్ వద్ద నుండి టెండర్లు పిలవటమైనది. ది.31-7-2010న సదరు దాఖలు చేయబడిన సీల్డు టెండర్లను చీఫ్ ఇంజనీరు(ఇన్‌ఛార్జి) గారి ఛాంబరు నందు టెండర్లు దాఖలుపరిచిన సప్లయిదార్ల సమక్షములో తెరువబడగా ఆయా సప్లయర్లు టెండరు షెడ్యూలు నందు కోడ్ చేసిన ధరలను ఐటమ్ వారీగా బహిరంగముగా చదవటమైనది.

టెండరుదారులు వారు ఒక్కొక్క ఐటమ్ కోడ్ చేసిన ధరలను, టెండరు షెడ్యూలు నందు తెలిపిన ఐటమ్స్ యొక్క రమారమి సంఖ్యతో అగు విలువను తులనాత్మక పట్టిక వేయగా ఈ క్రింద తెలిపిన వ్యాపార సంస్థలు తక్కువ కోడ్ చేయడమైనది.

| వరుస సంఖ్య | ఐటమ్ పేరు | సంస్థ పేరు | ఆఫీసు వారి అంచనా | తక్కువ కోడ్ చేసిన మొత్తము |
|---|---|---|---|---|
| 1 | కంప్యూటర్ మరియు జనరల్ స్టేషనరి (53 ఐటమ్) | ప్రవీణ్ స్టేషనరీ మార్ట్ | రూ.10,00,000/- | రూ.8,53,135.30 |
| 2 | ప్రీ ప్రింటెడ్ స్టేషనరీ (8 ఐటమ్) | ప్రవీణ్ స్టేషనరీ మార్ట్ | రూ.3,00,000/- | రూ.5,06,810.00 |
| 3 | మున్సిపల్ ఫారములు (17 ఐటమ్) | శ్రీ సత్యనాధ్ ప్రింటర్స్ | రూ.1,75,000/- | రూ.1,37,425.00 |
| 4 | ప్రింటింగు, బైండింగు మరియు స్క్రీన్ ప్రింటింగు | శ్రీ సత్యనాధ్ ప్రింటర్స్ | రూ.15,00,000/- | వ్యక్తిగత టెండరునందు అందరి టెండరుదారుల కంటే తక్కువ కోడ్ చేయడమైనది. |

పై పట్టికలోని 2వ ఐటమ్ అయిన ప్రీ ప్రింటెడ్ ఫారముల యొక్క మొత్తము విలువ రూ.5,06,810/-లుకాగా ఆఫీసు వారి అంచనా విలువ రూ.3,00,000/-లు అంచనాలు అనగా టెండరులోని అతి తక్కువగా కోడ్ చేసిన విలువ కంటే ఆఫీసు వారి అంచనా రూ.2,06,810/-లు తక్కువగా వున్నది. సదరు ప్రీ ప్రింటెడ్ స్టేషనరీ నందు జనన మరణ సర్టిఫికెట్ ఫారములు, నగదు రశీదులు మొదలగు అత్యావసర ఫారములున్నందు వలన పౌర సేవలను అందించు నిమిత్తమున్నూ మరియు ఆఫీసు వారి అవసరముల నిమిత్తము సదరు ప్రీ ప్రింటెడ్ ఫారముల అంచనాలను టెండరులోని అతి తక్కువ విలువకు సమానముగా సవరించవలసియున్నది.

కావున పై పట్టికలోని స్టేషనరీ ఐటమ్ నెం.1, 3, 4 లకు ఎదురుగా చూపబడిన టెండర్ నందు కోడ్ చేసిన విలువ ఆఫీసు వారి అంచనాల కంటే తక్కువగా వున్నందున, ఆయా ఐటమ్‌లకు ఎదురుగా చూపబడిన వ్యాపార సంస్థలకు ఒక సంవత్సర కాలమునకు నగరపాలక సంస్థకు అవసరమగు స్టేషనరీని సప్లయి చేయుటకు మరియు ఐటమ్ నెం.2నకు టెండరులో అతి తక్కువగా కోడ్ చేసిన విలువ మేరకు ఆఫీసు వారి అంచనాలు సవరించవలసినదిగానున్నూ మరియు సదరు వ్యాపార సంస్థకు సప్లయి చేయుటకు కాంట్రాక్టును ఇచ్చుటకు స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.D2-13522 / 09)

30/30- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ స్టోర్సునకు అవసరమైన ట్రై సైకిల్స్ సరఫరా చేయుటకుగాను ది.25-06-2010వ తేదీన టెండర్లు పిలువటమైనది. వచ్చిన టెండర్లలో శ్రీ సాయి బాలాజీ ఇండస్ట్రీస్, గుంటూరు వారి టెండరు ట్రై సైకిల్ ఒక్కింటికి రూ.11,700/-లు లోయస్ట్ టెండరు అయి వున్నదనియు సదరు టెండరర్ సరఫరా చేసిన శాంపిల్ టెండరు స్పెసిఫికేషన్ ప్రకారము వున్నందున, వారి యొక్క టెండరును 100 ట్రై సైకిల్స్ సరఫరా చేయుటకు రూ.11,70,000/-లు ఆమోదించవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-118134/2010).

31/31- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.23-10-2010తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి మరియు డిస్ట్రిక్ట్ కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.

| వివరములు | ప్రారంభ నిల్వ ది.26-09-2010 నుండి (రూ.) | ఆదాయము (రూ.) | మొత్తము (రూ.) | వ్యయము (రూ.) | అంత్య నిల్వలు ది: 23-10-2010 వరకు (రూ.) |
|---|---|---|---|---|---|
| 1) జనరల్ ఫండ్స్ | 59,11,818-00 | 8,99,19,454-00 | 9,58,31,272-00 | 9,13,97,518-00 | 44,33,754-00 |
| 2) విద్య ఫండ్స్ | 26,83,024-00 | --- | 26,83,024-00 | 1,00,566-00 | 25,82,458-00 |
| 3) యల్.సి.యస్.ఫండ్స్ | 8,20,686-00 | --- | 8,20,686-00 | --- | 8,20,686-00 |
| 4) యం.పి.గ్రాంటు ఫండ్స్ | 5,27,935-00 | --- | 5,27,935-00 | --- | 5,27,935-00 |
| 5) యస్.జె.యస్.ఆర్.వై.ఫండ్స్ | 28,34,644-00 | --- | 28,34,644-00 | --- | 28,34,644-00 |
| 6) పావలా వడ్డీ | 49,084-00 | --- | 49,084-00 | --- | 49,084-00 |
| 7) బాలికా సమృద్ధి పథకము | 67,750-00 | --- | 67,750-00 | --- | 67,750-00 |
| 8) ఎస్కో ఎక్కౌంట్ | 10,806-00 | --- | 10,806-00 | --- | 10,806-00 |
| 9) ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి., | 279-00 | --- | 279-00 | --- | 279-00 |
| 10) పి.ఎఫ్. అక్కౌంటు | 20,27,067-00 | 18,78,273-00 | 39,05,340-00 | 25,23,654-00 | 13,81,686-00 |
| 11) యు.జి.డి.అక్కౌంటు General | 63,08,833-00 | --- | 63,08,833-00 | 53,04,019-00 | 10,04,814-00 |
| 12) 12th ఫైనాన్స్ సాలిడ్ వేస్ట్ | 68,713-00 | --- | 68,713-00 | --- | 68,713-00 |
| 13) WATER SUPPLY General | 31,20,434-00 | 35,85,680-00 | 67,06,114-00 | 61,92,866-00 | 5,13,248-00 |
| 14) WATER SUPPLY (JNNURM) 35.48 | 27,944-00 | --- | 27,944-00 | --- | 27,944-00 |
| 15) JNNURM U.G.D. | 6,77,095-00 | --- | 6,77,095-00 | --- | 6,77,095-00 |
| 16) JNNURM S.W. DRAINS 49.12 | 15,316-00 | --- | 15,316-00 | --- | 15,316-00 |
| 17) JNNURM BSUP (H) 258.74 | 96,885-00 | --- | 96,885-00 | --- | 96,885-00 |
| 18) JNNURM BSUP 3.70 | 28,847-00 | --- | 28,847-00 | --- | 28,847-00 |
| 19) JNNURM WATER SUPPLY UTILITY 72.31 | 42,389-00 | 15,53,235-00 | 15,95,624-00 | 15,53,235-00 | 42,389-00 |
| 20) JNNURM STP | 3,70,849-00 | --- | 3,70,849-00 | --- | 3,70,849-00 |
| 21) JNNURM BSUP, CIRCLE-II 59.83 | 25,552-00 | 38,97,707-00 | 39,23,259-00 | 38,97,707-00 | 25,552-00 |
| 22) JNNURM BSUP - CIRCLE-II & III 26.48 | 618-00 | 36,71,279-00 | 36,71,897-00 | 36,71,279-00 | 618-00 |
| 23) JNNURM BRTS 152.64 | 1,46,002-00 | 45,44,991-00 | 46,90,993-00 | 45,44,991-00 | 1,46,002-00 |
| 24) RAJEEV PALLEBATA | 27,65,814-00 | --- | 27,65,814-00 | --- | 27,65,814-00 |
| 25) JNNURM HOUSING, CIRCLE-I 190.88 | 5,49,138-00 | --- | 5,49,138-00 | --- | 5,49,138-00 |
| 26) REPAIRS TO VAMBAY COLONY 7.73 | --- | 3,49,910-00 | 3,49,910-00 | 3,49,910-00 | --- |
| 27) MUNICIPAL SOLID WASTE 58.05 | --- | --- | --- | --- | --- |
| 28) RESTORATION OF ROADS 36.25 | --- | --- | --- | --- | --- |
| 29) JAKKAMPUDI LAY-OUT | --- | --- | --- | --- | --- |
| 30) NORTHERN PART OF VJA.CITY 178.15 | --- | 34,01,398-00 | 34,01,398-00 | 34,01,398-00 | --- |

## ది.26-09-2010 నుండి ది.23-10-2010 తో ముగియు జమా ఖర్చుల పట్టిక :

| **జమలు:** | | రూ. పై. |
|---|---|---|
| పన్నులు | -- | 8,37,82,516-00 |
| ఇతర జమలు | -- | 61,36,938-00 |
| **మొత్తము :** | | **8,99,19,454-00** |

| **ఖర్చులు :** | | |
|---|---|---|
| మేయరు, డిప్యూటి మేయరు, కార్పోరేటర్లు గౌరవ వేతనము | -- | 3,11,506-00 |
| ఉద్యోగుల జీతములు (నాన్ పి.హెచ్) | -- | 1,76,81,380-00 |
| పబ్లిక్ హెల్త్ వర్కర్లు జీతములు | -- | 1,30,84,255-00 |
| ఉద్యోగుల సప్లిమెంటరి బిల్లులు | -- | 18,41,473-00 |
| డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై.గ్రూపుల వేజెస్ | -- | 93,56,571-00 |
| ఆర్.సి.హెచ్.సెంటర్స్ సిబ్బంది గౌరవ వేతనము | -- | 3,60,894-00 |
| టైమ్‌స్కేలు సిబ్బంది జీతములు | -- | 22,18,442-00 |
| కాంట్రాక్టు లేబరు వేజెస్ | -- | 24,94,489-00 |
| కాంట్రాక్టు సిబ్బంది వేతనములు | -- | 6,57,274-00 |
| ఉద్యోగుల మెడికల్ రీఇంబర్స్‌మెంటు | -- | 2,80,487-00 |
| గ్రూప్ ఇన్సూరెన్సు బెనిఫిట్స్ చెల్లింపు | -- | 5,91,037-00 |
| L.T.CC,, H.T.CC చెల్లింపులు | -- | 1,36,88,387-00 |
| పెట్రోలు మరియు డీజిల్ ఆయిల్ | -- | 40,23,608-00 |
| ఇంజనీరింగ్ సెక్షను 'సి' బిల్లులు | -- | 7,90,769-00 |
| ఫోను బిల్లులు | -- | 4,27,198-00 |
| వెహికల్ డిపో బిల్లులు | -- | 9,70,028-00 |
| 'ఇ' సేవా ట్రాన్‌సాక్షన్ చార్జీలు | -- | 4,36,130-00 |
| హార్టికల్చర్ సెక్షను బిల్లులు | -- | 5,16,759-00 |
| స్టేషనరీ బిల్లులు | -- | 79,753-00 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | -- | 16,01,948-00 |
| PRO బిల్లులు | -- | 1,30,169-00 |
| వెహికల్స్ ఇన్‌సూరెన్సు | -- | 5,06,286-00 |
| వెహికల్స్ టాక్సేషన్ | -- | 5,06,337-00 |
| సెన్సస్ అడ్వాన్సు | -- | 17,000-00 |
| పోస్టల్ స్టాంపులు | -- | 14,158-00 |
| APSPDC Ltd. వారికి డెవలప్‌మెంటు చార్జీలు | -- | 5,44,577-00 |
| కాంట్రాక్టరు వర్కు బిల్లులు (జనరల్ వర్క్సు) | -- | 25,94,958-00 |
| ఇన్‌కంటాక్స్ చెల్లింపులు | -- | 10,50,468-00 |
| వ్యాట్ చెల్లింపు | -- | 1,21,177-00 |
| పింఛనుదారులకు పింఛను చెల్లింపు | -- | 1,45,00,000-00 |
| **మొత్తము :** | -- | **9,13,97,518-00** |

సం. అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, విజయవాడ నగరపాలక సంస్థ

// నకలు //

సెక్రటరీ, 26/10/10
విజయవాడ నగరపాలక సంస్థ
26/10/10

32/32- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమీషనర్ మరియు డైరెక్టర్ వారు 2010-2011 సంవత్సరానికి గాను 13వ ఆర్థిక సంఘము నుండి విజయవాడ నగరపాలక సంస్థకు రూ.791.36 లక్షలు విడుదల కానున్నది అందువలన విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని భాగస్వాములతో సంప్రదించి వార్షిక అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయవలసినదిగా కోరడమైనది. దీనికి సంబంధించిన ముసాయిదాను 16-09-2010 నాడు జరిగిన కౌన్సిల్ సమావేశము అంగీకరించడము జరిగినది. దానికి అనుగుణంగా రూ.791.36 లక్షలు సంవత్సరిక అభివృద్ధి ప్రణాళిక ను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగినది. ఈ మొత్తంలో రూ.200.00 లక్షలును అర్బన్ పారెస్ట్రీ శాఖకు కేటాయించడమైనది. దీనిలో పార్కుల అభివృద్ధి మరియు పరిరక్షణతోపాటు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలు సంరక్షణ కూడా ఉన్నది. దీనికి అనుగుణంగా జాయింట్ వెంచర్‌లో బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్ఫర్ పద్దతిలో ఈ దిగువ తెలిపిన రెండు పర్యావరణ పార్కులను నిర్మించడానికి నిర్ణయించడమైనది.

1 గుణదల ఎకో పార్కు

2 ఇంద్రకీలాద్రి ఎడ్వెంచర్ పార్కు

గుణదల - ఎకో పార్కు

ప్రతి సంవత్సరం 5 లక్షలు పైగా పర్యాటకులను, భక్తులను ఆకర్షిస్తున్న గుణదల కొండ ప్రాంతములోని దృశ్యాలు విజయవాడను అధునాతన విజయవాడగా మార్చడంలో కీలకపాత్ర వహిస్తుంది కనుక గుణదలలో రెండు నుండి మూడు ఎకరాల స్థలంలో గుణదల ఎకో పార్కును రూ.10 కోట్లు ప్రాజెక్టు వ్యయంతో నిర్మించదలచడమైనది. ఆపార్కులో ఏర్పాటు చేయనున్న సౌకర్యములు అనగా ఔత్సాహికులకు ట్రాకులు, దారికి ఇరువైపుల చిన్న షాపులు ఉండే బజారులు, ఫస్ట్ క్లాస్ కుటుంబ డైఅవుట్ పార్కు, విశాలమైన లాన్స్, మినీ ట్రైన్, కుంభకర్ణ విగ్రహాలు మొదలైనవి ఇమిడి ఉన్నాయి.

| అంచనా వ్యయము:- | | రూ.కోట్లలో |
|---|---|---|
| భూమి అభివృద్ధి మరియు సుందరీకరణ | - | 5.00 |
| ట్రాక్ అభివృద్ధి మరియు పనులు | - | 2.00 |
| విజయవాడ నగరపాలక సంస్థ వాటా | - | 2.50 |
| ప్రాధమిక వ్యయం | - | 0.50 |
| | | ------- |
| | | 10.00 |

ఇంద్రకీలాద్రి, ఎడ్వెంచర్ పార్కు

పురాణకాలం నుండి వీరత్వానికి, విజయానికి నిలయమై ఉన్న ఇంద్రకీలాద్రి పర్వత ప్రాంతం సాహస క్రీడలకు ట్రాకింగ్‌కు అనువుగా ఉన్నందున, దీనిని ఒకటి, రెండు ఎకరాల స్థలములో పార్కును నిర్మించడం జరుగుతుంది. దీనిలో పర్వతారోహణ, బంగి జంపింగ్ వంటి సాహస క్రీడలు కొండపైన అంబేద్కర్ కూర్చున్నట్లుగా ఉన్న భారీ విగ్రహము మొదలైనవి ఇందులో ఏర్పాటు చేయబడనున్నవి.

| అంచనా వ్యయము:- | | రూ.కోట్లలో |
|---|---|---|
| భూమి అభివృద్ధి మరియు సుందరీకరణ | - | 5.00 |
| ట్రాక్ అభివృద్ధి మరియు పనులు | - | 2.00 |
| విజయవాడ నగరపాలక సంస్థ వాటా | - | 2.50 |
| ప్రాధమిక వ్యయం | - | 0.50 |
| | | -------- |
| | | 10.00 |

పై తెలిపిన రెండు ECO పార్కుల వలన విజయవాడ నగర ప్రజలకు మరియు పర్యాటకులకు మనోరంజకముగా ఉండును, కనుక సదరు పార్కులు అభివృద్ధి చేయుటకు 13వ ఆర్థిక ప్రణాళికా సంఘ నిధులలో నందు రూ.200.00 లక్షలు కేటాయించబడినందున సదరు పార్కుల నిర్మాణమునకు EOI & RFP లను తయారు చేయుటకు మరియు కొండలపై పార్కుల నిర్మాణము కొరకు కలెక్టరు, కృష్ణా జిల్లా వారి అనుమతి పొందుటకు వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(Rc-DL-155126/2010)

33|33 — నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదివి, ఉన్నత విద్యకు వెళ్లే పేద విద్యార్థినీ, విద్యార్థుల కొరకు విరాళములు ఇచ్చుటకు కొందరు దాతలు ముందుకు రావడం వల్ల, ప్రత్యేకంగా కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయుట అవసరమైనది. అందులోని కొందరి దాతల వివరాలు ఇవ్వబడినవి.

మెస్సర్స్ చక్కా ధనకోటి సూర్య ప్రకాశరావు చారిటబుల్ ట్రస్ట్ వారు పేద మున్సిపల్ విద్యార్థుల కొరకు రూ.2,00,000/- లు విరాళమును చెక్కు ద్వారా పంపి యున్నారు. హైద్రాబాదు నుండి మరియొక దాత 1,82,000/- మరియు శ్రీ కె.సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్, విజయవాడ నగరపాలక సంస్థ పేద విద్యార్థుల కొరకు రూ.500/- చెక్కు పంపినారు. సదరు మొత్తమును బ్యాంకు నందు కార్పస్ ఫండ్‌గా ఎకౌంటు నందు జమ చేసి స్కూలు విద్యార్థుల కొరకు వినియోగించుటకు, ఈ దిగువ తెలిపిన కమిటిని ఏర్పాటు చేయటమైనది.
సదరు కమిటి సభ్యులు:

| | | | |
|---|---|---|---|
| 1. | అడిషనల్ కమీషనర్ (జి) | - | చైర్మన్. |
| 2. | ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు | - | ఎక్స్ అఫిషియో ఫైనాన్సియల్ అడ్వయిజర్ |
| 3. | ఇన్‌చార్జ్ ఆఫీసర్ - ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు | - | మెంబరు. |
| 4. | డిప్యూటి ఎడ్యుకేషనల్ అధికారి | - | కన్వీనర్. |
| 5. | ప్యానల్ హెచ్‌ఎం (10 మెంబర్సు) | - | మెంబర్సు |

ప్రతి మొదటి శనివారం పై సభ్యులు సదరు కార్పస్ ఫండ్ వినియోగించుటకు నిర్ణయము తీసుకొని కమీషనర్ గారి అమోదము కొరకు ఫైలు పంపవలెను.

కమిటి ద్వారా తీసుకొనిన నిర్ణయాలను కమీషనర్ గారు ఆమోదించ వచ్చును లేదా తిరస్కరించ వచ్చును.

ఆర్థిక సంబంధిత లావాదేవీలన్నియు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు గారి ద్వారాను, డబ్బును చెక్కు ద్వారా బ్యాంకు నుండి డ్రా చేయుటకు కమీషనర్/అడిషనల్ కమీషనర్ (జి) మరియు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు గార్లు joint signature చే అకౌంటు నుండి డ్రా చేయవలెను.

కావున పై తెల్పిన విరాళములతో కార్పోస్‌ఫండుగా ప్రత్యేక ఖాతాను తెరిచి operate చేయుటకు, పై కమిటీ constitute చేయుటకు మరియు పై సూచనలను ఆమోదించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచుతున్న ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.K2-29005/07)

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ ఇ. అశోక్ మౌర్య, ఎం.ఏ.,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: -11-2010

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.27-10-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

ది.27-10-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన
స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

1/1 నుండి 5/5 వరకు - ఆమోదించడమైనది.

6/6 - G.O. నిబంధనలకు లోబడి ఆమోదించడమైనది.

7/7 నుండి 10/10 వరకు - ఆమోదించడమైనది.

11/11 - పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

12/12 నుండి 14/14 వరకు - ఆమోదించడమైనది.

15/15 - పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

16/16 - ఆమోదించడమైనది.

17/17 - ప్రతిపాదనలో తెలియజేసిన 4 గురు M.B.B.S., పట్టభద్రులను నగరపాలక సంస్థ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు ది.30-11-2010 వరకు ఆమోదించడమైనది.

18/18 నుండి 30/30 వరకు - ఆమోదించడమైనది.

31/31 - రికార్డు చేయడమైనది.

32/32 మరియు } ఆమోదించడమైనది.
33/33

సం./- డి. ఐజక్ బాబు,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.